# బిఎస్ఎన్ఎల్ ప్రయివేటీకరణకి అనుగుణముగా సమర్పించబడిన

# ఐ ఐ ఎం అహమ్మదాబాద్ మధ్యంతర నివేదిక

4 జి స్పెక్ట్రమ్ కేటాయింపును  రిటైర్మెంటు వయసు 58 కి తగ్గింపు, వి ఆర్ ఎస్, ప్రయివేటీకరణ తదితర కార్మిక వ్యతిరేక చర్యలతో  ముడి పెట్టే ఈ సిఫార్సులను తిరస్కరించుదాం

బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకు అవసరమయిన సిఫార్సులివ్వాలని ఐఐఎం అహమాదాబాద్ ను టెలికాం డిపార్ట్మెంట్ కోరింది. ఖాయిలా పడిన లేదా ఖాయిలా పడటం ప్రారంభమయిన ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణపై డి పి ఈ (డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్) 29.10.2015న ప్రకటించిన మార్గ దర్శక సూత్రాల కి అనుగుణముగా ఈ సిఫార్సులు ఉండాలని అన్నది(ఈ మార్గ దర్శక సూత్రాలను నష్టాలలో వున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరమ్ చేసే ఉద్దేశముతో మోడి ప్రభుత్వము వచ్చిన తరువాత డిపిఈ తయారు చేసింది).  బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ కి సంబంధించి వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్నది కాబట్టి వెంటనే ఒక మధ్యంతర నివేదిక ఇవ్వాలని కోరుతూ టెలికాం డిపార్టుమెంటు ఐఐఎం అహ్మదాబాద్ ను కోరింది. ఇందుకనుగుణముగా ఐఐఎం అహ్మదాబాద్ ఒక మధ్యంతర నివేదికని కొద్ది రోజుల క్రితమే సమర్పించింది. ఈ మధ్యంతర నివేదిక ప్రకారం:

1. జియో వచ్చిన తరువాత 4 జి స్పెక్ట్రమ్ లేని కంపెనీని మూసి వేయాల్సిందే. కాబట్టి బిఎస్ఎన్ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి. కానీ ఈ క్రింది షరతులతో కేటాయించాలి:
   - తాను మారగలనని బిఎస్ఎన్ఎల్ హామీ ఇస్తేనే 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి. అది కూడా 5 సంవత్సరాలకే ఇవ్వాలి(మామూలుగా అయితే లైసెన్సు కాలం 20 సం.)
   - 20000 టవర్సు ను 4జి కి అప్గ్రేడ్ చేయటానికి రు.11000 కోట్లు కావాలి. ఈ పనిని తక్కువ ఖర్చుతో చేయటానికి ప్రయివేటు టెలికాం కంపెనీలలాగానే "మేనేజ్డ్ సర్వీసెస్  ఆపరేషన్స్" అమలు చేయాలి(నెట్ వర్క్ ఇన్స్టలేషన్ , మెయింటెనెన్స్ అంతా వేరే కంపెనీకి రెవెన్యూ షేరింగ్ ప్రాతిపదికన ఇవ్వటం).
   - 4జి స్పెక్ట్రమ్ ను మొదట 5 సంవత్సరాలకు కేటాయించాలి. ఇందుకు వెంటనే చెల్లించాల్సిన లైసెన్సు ఫీజు రు. 1875 కోట్లు అవుతుంది (20 సంవత్సరాలకి రు. 15000 కోట్ల చొప్పున 5 సంవత్సరాలకి రు. 3750 కోట్లు కాగా అందులో సగం రు.1875 కోట్లు వెంటనే చెల్లించాలి ,  మిగతాది వాయిదాలలో చెల్లించాలి )

- 4 జి ఇచ్చిన 5 సంవత్సరాల తరువాత పని తీరు మెరుగు పడితే మిగతా 15 సంవత్సరాలకి పొడిగించవచ్చు.
- 4 జి ఇచ్చిన 3వ సంవత్సరం నుండి ఏ సర్కిల్ కి ఆ సర్కిల్ కనీసం తనకి అయ్యే ఆపరేషనల్ (మెయింటెనెన్స్) ఖర్చులను సంపాదించుకోగల స్థితి లో వుండాలి.
- ఉద్యోగుల సంఖ్య ని తగ్గించేందుకు అవసరమయిన ఆర్థిక సహాయాన్ని ప్రతి సర్కిల్ కు డిఓటి అందించాలి.
- 4 జి ఇచ్చిన 3 సంవత్సరాల తరువాత పని తీరు బాగుంటె 5 జి కేటాయించవచ్చు.

2. డిఓటి నుండి బిఎస్ ఎన్ఎల్ కు **ఆస్తుల (ల్యాండ్ & బిల్డింగ్స్) బదిలీ** త్వరగా జరగాలి. ఈ ఆస్తులను (ఖాళీ స్థలాలను) ను **ద్రవ్యీకరణ** చేయాలి( అమ్మాలి). ఇందుకు ప్రభుత్వ మద్దతు తో పాటు ఈ పనిని ఒక స్వయంప్రతిపత్తిగల సంస్థకి అప్పగించాలి.
3. **బిటిసిఎల్** (బి ఎస్ ఎన్ ఎల్ టవర్ కార్పొరేషన్ లిమిటెడ్) కు టవర్లను బదిలీ చేయాలి. ఈ పని వెంటనే (6 నెలలోగా) జరగాలి. టవర్ కంపెనీకి వచ్చే ఆదాయం పై 8 శాతం రెవెన్యూ షేరింగ్ వుండదు. ఆ మేరకు బిఎస్ ఎన్ఎల్ కు ఖర్చు తగ్గుతుంది.
4. బిటిసిఎల్ అధీనం లో ఒక **ఫైబర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగాన్ని** ఏర్పాటు చేయాలి( వాస్తవానికి ఫైబర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీని ఏర్పాటు చేయాలి, కానీ స్వల్ప కాలిక ప్రక్రియగా ఈ విభాగం ఏర్పాటు అవసరం) ఫైబర్ మరియు ఎఫ్ టి టి హెచ్ సేవల ప్రాధాన్యత పెరుగుతున్నందున ఈ విభాగం వెంటనే అవసరం. 6 నెలలలోగా దీనిని ఏర్పాటు చేయాలి.
5. బిటిసిఎల్ అధీనం లో **ప్రాజక్ట్స్ విభాగాన్ని** ఏర్పాటు చేయాలి. నిజానికి ఇందు కోసం ఒక ప్రాజక్ట్స్ కంపెనీ విడిగా ఏర్పాటు చేయటం అవసరమయినప్పటికి తాత్కాలిక చర్యగా దీనిని సిఫార్సు చేస్తున్నాము. 6 నెలల లోగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలి. గ్రామీణ సేవల , వెనక బడిన ప్రాంతాల సేవల , పర్వత ప్రాంతాల సేవల విస్తరణకి మరియు సైన్యానికి కావాల్సిన నెట్ వర్క్ ఏర్పాటు తదితర పనులను ఈ విభాగం నెరవేర్చాలి. ఈ విభాగం ఆదాయం పై 8 శాతం రెవెన్యూ షేరింగ్ వుండదు.
6. రిటైర్మెంట్ వయసు **60 నుండి 58** కి తగ్గించాలి. దీని వలన 33568 మంది ఉద్యోగులు వెంటనే రిటైర్ అవుతారు. రానున్న 6 సంవత్సరాలలో దీని వలన జీతాల ఖర్చులో రు. 13,895 కోట్లు ( థర్డ్ పి ఆర్ సి అమలు కాకుండా అయితే) తగ్గుతుంది. 15% ఫిట్మెంట్ బెనిఫిట్ తో మూడవ పిఆర్సి అమలు జరిగినప్పటికి రు.7505 కోట్లు జీతాల ఖర్చు తగ్గుతుంది.
7. 50 నుండి 58 సంవత్సరాల వయసు లోపు వారికి గుజరాత్ నమూనా వి ఆర్ ఎస్ ఇవ్వాలి. దీని ప్రకారం సి సి ఎస్ (పెన్షన్ రూల్స్) రూల్ 37 ఏ ప్రకారం మామూలుగా వచ్చే పెన్షనరీ బెనిఫిట్సు కు అదనముగా ఎక్స్ గ్రేషియా వస్తుంది. ఈ ఎక్స్ గ్రేషియాని అయిన సర్వీసు ప్రతి సంవత్సరానికి 30 రోజులు లేదా

మిగిలిన సర్వీసు (58 సంవత్సరాల వరకు) ప్రతి సంవత్సరానికి 25 రోజుల వేతనం (పే ప్లస్ డిఏ) చొప్పున ఏది తక్కువ అయితే దానిని చెల్లించే విధముగా లెక్కిస్తారు. 50 – 58 వయసు లోపు వున్న ఉద్యోగులలో 25 శాతం అనగా 20833 మంది వి ఆర్ ఎస్ తీసుకోవచ్చునని అంచనా. ఇందుకు అయ్యే ఖర్చు థర్డ్ పి ఆర్ సి లేకుండా అయితే సంవత్సరానికి రు. 1 ,670 కోట్లు అని, థర్డ్ పి ఆర్ సి తో అయితే రు.1921 కోట్లని అంచనా వేశారు.

8. సర్కిల్ వారి గా బిజినెస్ ప్లాన్స్ రూపొందించి ఆ ప్రణాళిక అమలుకు అవసరమయిన ఋణ సహాయాన్ని ఆ ప్లాన్ అమలు జరుగుతున్న మేరకు దశల వారీగా ప్రభుత్వ హామీతో (లెటర్ ఆఫ్ కాన్ఫిడెన్స్) అందే ఏర్పాటు చేయాలి.
9. బిఎస్ఎన్ఎల్ ను లిస్టింగ్ (వాటాల అమ్మకం కోసం షేర్ మార్కెట్ లో రిజిస్టర్ చేయటం) చేసినా ప్రస్తుతం మార్కెట్ పరిస్తితి బాగా లేదు. కాబట్టి 5 సంవత్సరాల తరువాత పైన చెప్పినవన్నీ అమలు జరిగి పరిస్థితి మెరుగయితే అప్పుడు బిఎస్ఎన్ఎల్ వాటాల అమ్మకం లేదా ప్రయివేటీకరణ చేయవచ్చు.

**ఒక ఐఆర్ఎం ను సృష్టించాలి:** పైన చెప్పిన విధానాలు సక్రమముగా అమలు జరిగేందుకు బిఎస్ఎన్ఎల్ బోర్డు తీసుకునే నిర్ణయాలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ఒక "ఇండిపెండెంట్ రివ్యూ మెకానిజం" ను ఏర్పాటు చేయాలి. ఇందులో ప్రభుత్వ ప్రాతినిధ్యం చాలా తక్కువగా వుండాలి. అంటే ఇవన్నీ సక్రమముగా జరుగుతున్నాయో లేదో ప్రయివేటు శక్తుల ఆధిపత్యం వుండే యంత్రాంగం పర్యవేక్షించాలి!

నష్టాలలో వున్న బిఎస్ఎన్ఎల్ ను ఎవరూ కొనరు కాబట్టి దానిని ముక్కలుగా విభజించి ఉద్యోగుల సంఖ్యని తగ్గించి (అంటే ఉద్యోగులను బలి చేసి )ఆకర్షణీయం చేసి ప్రయివేటు పరమ్ చేయటమే ఈ మధ్యంతర సిఫార్సుల సారాంశం.

గతం లో శ్యామ్ పిత్రోడా , బిఆర్ పిఎస్ఈ తదితరాలు ఇటువంటి సిఫార్సులే చేయగా వాటన్నింటిని తిప్పి కొట్టిన ఘన చరిత్ర బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకి వున్నది. అయితే ఇప్పుడు ఉద్యోగుల భారీ తగ్గింపుని 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు లేదా వేతన సవరణ తో ముడి పెట్టె ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమస్య ఏమిటంటే ఇవి చేయటానికి నిధులెక్కడివి? 60 సంవత్సరాల వయసు ప్రకారం జరుగుతున్న రిటైర్మెంట్ల వలన ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గుతున్న పరిస్థితులలో విఆర్ఎస్ లేదా 58 సంవత్సరాల రిటైర్మెంట్లు అవసరం లేదు. పైగా సడెన్ గా 33568 మందికి లీవ్ ఎంక్యాష్మెంట్ గాని లేదా విఆర్ఎస్ విషయం లో భారీ స్థాయిలో లీవ్ ఎంక్యాష్మెంట్ మరియు ఎక్స్గ్రేషియా చెల్లించేందుకు గాని బిఎస్ఎన్ఎల్ వద్ద నిధులు లేవు. ప్రభుత్వము ఇవ్వదు. పరిష్కరించ సాధ్యముగాని వైరుధ్యాలు ఈ ప్రతిపాదనలలో వున్నాయి. ఇంతేగాక బిఎస్ఎన్ఎల్ ప్రయివేటు పరమయితే ఉద్యోగ భద్రత వుండదు. పెన్షన్ భద్రత వుండదు.

కాబట్టి రిటైర్మెంట్ వయసు తగ్గింపు లేదా విఆర్ఎస్ లను వ్యతిరేకించాలి. వేతన సవరణ పెన్షన్ సవరణ, బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ లెక్కింపు , 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు , డైరెక్ట్ రిక్రూటీస్ కు 30 శాతం రిటైర్మెంట్ బెనిఫిట్సు కోసం మన పోరాటాన్ని కొనసాగించాలి.